



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గుంటూరు పల్నాడు

శుక్రవారం 31 అక్టోబర్ 2025 - పేజీలు 9




# ఇదీ కన్నా మార్కు రాజకీయం



సత్తెనపల్లి , మేజర్ న్యూస్ : దాడులు, కిడ్నాపులు, వాయిదాలు, ఊహించని ట్విస్టులు, ఎలాంటి సంచనాలు లేవు... అంతా సాఫీగా జరిగిపోయింది. అనుభవం, అధికారాన్ని రంగరించిన " కన్నా మార్కు " రాజకీయ వ్యూహం తో ముప్పాళ్ళ మండల ఎంపీపీ పీఠం మార్పు లో కీలక అంశం పూర్తయింది. ఇక అధికారమకుటం ధరించటమే తరువాయి. వైయస్సార్సీపి ఎంపీపీగా, ఎంపీటీసీలుగా బలమైన సామాజిక వర్గం నేతలేఉన్నా, తెలుగుదేశం పార్టీకి ఒక్క అధికార ఎంపీటీసీ లేకపోయినా.. కూటమి ప్రభుత్వం ఇంత సజావుగా అవిశ్వాస తీర్మానం ఎలా నెగ్గింది.? తమ వారు లేకపోయినా అధికార మార్పిడికి ఇంత సాహసం ఎందుకు చేసింది..? దీని వెనక ఆలోచన, కార్యాచరణ పై ప్రత్యేక కథనం.

**దౌర్జన్యాలు లేకుండా వ్యూహాత్మకంగా "అధికార" మార్పిడి**

**లక్ష్మీ నారాయణుడి ఆదేశం.. "బత్తుల" సాకారం**

### ఇది కన్నా మార్క్ గ్యారేజ్...

సుదీర్ఘకాలం రాజకీయాలు, పదవులు అధిరోహించిన కన్నా లక్ష్మీనారాయణ పనితీరులో తనదైన ముద్ర వేస్తారని అనుచరులు చెప్పుకుంటారు. ఒకరికి మాట ఇస్తే దాని తర్వాత ఎంతమంది చెప్పినా మొదటి ప్రాధాన్యతకే కట్టుబడి ఉంటారనేది ఆయన నైజం. రాజకీయాల్లో విలువలు సంప్రదాయాల కన్నా.. కార్యకర్తలకు,వ్యక్తులకు నాయకులు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే గొప్ప నాయకత్వ లక్షణం అని వారు బలంగా నమ్ముతున్నారు. ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన కళ్ళం వీర భాస్కర్ రెడ్డికి ఇచ్చిన మాటకు కట్టుబడి, ఎంపీటీసీలలో

2లో

# తుఫాను నష్ట నివేదికలు అందజేయాలి

**జిల్లాలో అన్నీ గ్రామాలలో మౌలిక వసతులు కల్పించండి**

**మొంథా జిల్లా ప్రాంతీయ ప్రత్యేక అధికారి ఆర్.పి.సిసోడియా**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ వలన జరిగిన నష్టాన్ని ఎన్యూమరేషన్ చేసి తక్షణం నివేదిక అందజేయాలని సంబంధిత అధికారులను ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మొంథా జిల్లా ప్రాంతీయ ప్రత్యేక అధికారి ఆర్.పి.సిసోడియా ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వీడియో సమావేశ మందిరంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, నగర పాలక కమిషనర్ పులి శ్రీనివాసులు , సంయుక్త కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవతో కలసి జిల్లా అధికారులతో మొంథా తుఫాన్ వలన కలిగిన నష్టం పై సమీక్షించారు. జిల్లాలో తుఫాన్ వలన ఆస్తి, పంట నష్టం, పశు నష్టం, గృహాల నష్టం పై జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 22 వేల హెక్టార్ల లో పంట నష్టం అంచనాలపై శాస్త్రవేత్తల బృందంతో వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలనలో ఉన్నారని వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. విద్యుత్ అధికారులు బుధవారం సాయంత్రానికి విద్యుత్ ని పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. జిల్లా పంచాయితీ అధికారి బి.వి. నాగసాయి కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అన్నీ గ్రామాలలో శానిటేషన్ చేస్తున్నామని, సూపర్ క్లోరినేషన్ చేస్తున్నామని తెలిపారు. 228 ట్యాంకులను క్లోరినేషన్ చేయడం జరిగిందని, ఎక్కడైనా గ్రామాలలో నిల్వ వున్న నీటిని బయటకు పంపిస్తున్నామని తెలిపారు. పశు సంవర్ధక శాఖ అధికారి మాట్లాడుతూ 18 మండలాలో తుఫాన్ పై విస్తృతంగా అవగాహన కల్పించడం పై పశు నష్టం ఎక్కువగా లేదని కొన్ని పశువులు చనిపోయిన వాటిని గురించి అధికారులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఆర్.డబ్ల్యూఎస్ అధికారి మాట్లాడుతూ తుఫాన్ వలన డామేజ్ ఏమి లేదని ఎప్పటికప్పుడు నీటి నమూనాలు సేకరించి పరిక్షించడం జరుగుతుందని అన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగలేదని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ వర్షాల వలన కెనాల్స్ ఓవర్ ఫ్లో అయ్యాయని కెనాల్స్ కు , టాంకులకు ప్రమాదం లేదని కృష్ణ వెస్టన్ డెల్టాలో కొన్ని డ్రైన్స్ డామేజ్ అయ్యాయని వివరించారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మాట్లాడుతూ రైతులకు పంట నష్ట పరిహారం త్వరగా అందించేందుకు వ్యవసాయ అధికారులు

వివరాలు 2లో...





# పునరావాస ప్రజలకు రేషన్ పంపిణీ

**తెనాలిలో ప్రారంభించిన మంత్రి నాదెండ్ల**

**తెనాలి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో అధికార యంత్రాంగం సమిష్టి కృషితో తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొని ఆస్తి నష్టం ప్రాణా నష్టం జరగకుండా చూశామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తుఫాన్ సమయంలో పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధిత కుటుంబాలకు గురువారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్థిక సాయం నిత్యవసర వస్తువుల పంపిణీ

2లో

# వరి పొలాలను పరిశీలించిన చీఫ్ విప్ జీవి

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతన్నలకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భరోసా ఇచ్చారు. తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పొలాలను, రోడ్ల నష్టాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ క్లిష్ట సమయంలో రైతులు ధైర్యంగా ఉండాలని, నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు

వివరాలు 2లో...



# పెట్రోల్ బంకును ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ




వినుకొండ మేజర్ న్యూస్: వినుకొండ మండలం, అందుగుల కొత్త పాలెం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరంగ ఫీలింగ్ స్టేషన్ పెట్రోల్ బంకును గురువారం లిప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. డీసీసీబీ చైర్మన్ లిమక్కెన మల్లికార్జున రావు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను నష్ట నివేదికలు అందజేయాలి

మొదటి పేజీ తరువాయి

త్వరితగతిన ఎన్యూమరేషన్ ను పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి తుఫాన్ నష్ట అంచనాలను సేకరించి నివేదికను త్వరిత గతిన అందజేయాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలలో వున్న వారికి ఇంటికి తిరిగి వెళ్ళే టప్పుడు ఒక వ్యక్తి అయితే వెయ్యి రూపాయలు , ముగ్గురు ఆపై సభ్యులు గల కుటుంబానికి మూడు వేల రూపాయలు చొప్పున చెల్లించాలని, తమకు డబ్బుతో పాటు బియ్యం, నూనె, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు, పామ్ ఆయిల్తో కూడిన కిట్లులను అందించాల్సివున్నదని, పునరావాస కేంద్రాలలో వున్న వారి వివరాలను నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె ఖాజావలి, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ వి.జ్యోతి బసు, పశు సంవర్ధక శాఖ అధికారి సత్యనారాయణ, డి.ఎం.అండ్ హెచ్ ఓ. డా. విజయలక్ష్మి, ఏ.పి.ఎం.ఐ.పి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎల్. వజ్రశ్రీ, హౌసింగ్ పి.డి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్. ఇ కె.కళ్యాణ్ చక్రవర్తి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వి. చెన్నయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## వరి పొలాలను పరిశీలించిన చీఫ్ విప్ జీవి

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక యాప్ ద్వారా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**క్షేత్రస్థాయి పర్యవేక్షణ, నష్టం అంచనా**

మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి జీవీ ఆంజనేయులు ఈపూరు మండలం కొచ్చర్లలో నేలకొరిగిన వరి పొలాలను పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయన వెంట ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విద్యాలయం నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు శ్రీనివాసరావు, నగేష్ కూడా ఉన్నారు. ఈదురు గాలుల ప్రభావంతో వరి చేలు నేలకొరిగినట్లు గుర్తించారు. కీలక దశలో పంట దెబ్బతినడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం తప్పదని రైతులు ఆయన వద్ద ఆందోళన వ్యక్తం చేయగా, ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు.

**శాస్త్రీయ పద్ధతులతో తక్షణ రక్షణ: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం సహకారం:** ప్రస్తుత సంక్షోభ సమయంలో రైతులు కేవలం నష్టపరిహారం కోసం ఎదురు చూడకుండా, మిగిలిన పంటను రక్షించుకునేందుకు వీలుగా జీవీ ఆంజనేయులు వెంటనే ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలను కొచ్చర్లకు తీసుకువచ్చారు. శాస్త్రవేత్తలు శ్రీనివాసరావు, నగేష్ గారు వరి పంట సంరక్షణకు పలు అత్యంత కీలకమైన సూచనలు చేశారు.

**శాస్త్రవేత్తల తక్షణ సూచనలు:** 1. గింజ రంగు మారకుండా: పాలు పోసుకునే దశలో కిందపడిన వరి పంటకు తక్షణమే 'టిల్ట్' అనే మందును పిచికారీ చేయాలని సూచించారు. దీనిని ఎకరానికి 200 మి.లీ.ల చొప్పున పిచికారీ చేయడం వల్ల గింజ రంగు మారకుండా ఉండటంతో పాటు, మానిపండు తెగులు గానీ, పొడ తెగులు గానీ రాకుండా ఉంటుందని తెలిపారు.

2. అగ్గి తెగులు నివారణ: మళ్లీ వారం రోజుల తర్వాత అగ్గి తెగులు సోకే అవకాశం ఉంటుందని, మచ్చలు కనిపించిన తర్వాత మాత్రమే 'భీమ్' అనే మందును ఎకరానికి 120 గ్రాముల చొప్పున పిచికారీ చేసుకోవాలని, మచ్చలు కనిపించకపోతే పిచికారీ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

3. పంటకు పోషకాలు: పొట్ట దశలో ఉండి, నిలబడిన వరి పొలాల్లో నీటిని బయటకు విడిచి పెట్టిన తర్వాత, ఎకరానికి 25 కిలోల యూరియా, 15-20 కిలోల పొటాషియం వేసుకోవాలని సూచించారు.

# ఇదీ కన్నా మార్కు రాజకీయం





మొదటి పేజీ తరువాయి

అసంతృప్తిని, వ్యతిరేకతను గుర్తించి, ముప్పాళ్ళ మండల పరిషత్ అభివృద్ధికి దోహదపడాలనే సంకల్పంతో కన్నా అధికార మార్పు కు శ్రీకారం చుట్టారు. ఆయన సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని ,అధికారాన్ని ఉపయోగించారు. పలు దఫాలుగా నేరుగా ఆయన ఎంపీటీసీలుతో మాట్లాడారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా మీ అభీష్టం తోనే ముందుకు సాగుతామన్నారు. మీకు అండగా ఉంటామనే స్పష్టమైన హామీ ఇచ్చారు. ఆనక ఎలాంటి సంచలనాత్మక సంఘటనలు జరక్కుండా వ్యూహం రచించి, అమలుకు ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల కు ఆయన బాధ్యతలు అప్పగించారు. అనుకున్నది సాధించారు.

**నాడు చేజారింది ...నేడు దక్కనుంది**

ముప్పాళ్ళ మండలానికి చెందిన కళ్ళం వీర భాస్కర రెడ్డి రుద్రవరం ఎంపీటీసీ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పటి శాసనసభ్యులు అంబటి రాంబాబు... ఎంపీపీగా కళ్ళం కు అవకాశం ఇచ్చినా ఆర్థిక వనరులు, పరిస్థితుల కారణంగా నాడు అవకాశం దక్కలేదు. వీర భాస్కర రెడ్డి గతంలో తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు యువత అధ్యక్షునిగా పనిచేశారు. క్రియాశీలకంగా ఉండేవారు. అనంతరం వైఎస్ఆర్ సీపీలో చేరారు. పదవులు ఏమి నిర్వహించకపోయినా.. పార్టీలో కీలకంగా పని చేశారు. ఆ ప్రభుత్వ హయాంలో ఎంపీపీగా అవకాశ రాకపోవడం, నేతలతో అభిప్రాయ బేధాలతో 2024 ఎన్నికల ముందు కన్నా సమక్షంలో తన రాజకీయ భవిష్యత్తుపై హామీ తీసుకొని తెలుగుదేశం పార్టీలో చేరారు. కన్నా లక్ష్మీనారాయణ గెలుపులో న్యాయవాదిగా, బలమైన సామాజిక వర్గ నేతగా అండగా నిలిచి తన వంతు కృషి చేశారు. నాడు కన్నా ఇచ్చిన హామీని గుర్తు చేసి, నేడు ఆయన సహకారం చేసుకొని అధికార పీఠం దక్కించుకోనున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

**చాకచక్యంతో రాజకీయ పరిణతి చూపిన " బత్తుల "**



శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాలను, ప్రణాళికను అమలు చేసేందుకు మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బత్తుల నాగేశ్వరరావు చాకచక్యంతో వ్యవహరించి, రాజకీయ పరిణతి చూపి పరిస్థితిని సజావుగా చక్కబెట్టారు. 12 మంది ఎంపీటీసీలలో ఒకరు చనిపోగా ఎన్నికలకు ముందు, తర్వాత 4 గురు ఎంపీటీసీలు కూటమిలో చేరారు. మరో ఇద్దరు కళ్ళం కు అనుకూలంగా ఉన్నారు. మిగిలిన నలుగురిలో ఇద్దరిని అవిశ్వాస తీర్మానానికి ఒప్పించేందుకు రెండు నెలల పాటు బత్తుల నాగేశ్వరావు అన్ని అస్త్రాలను వినియోగించారు. ఎంపీటీసీలకు ఉన్న ఆదాయ వనరులను కట్టడి చేశారు. కేసులు నమోదు చేయించారు .మొత్తానికి దారికి తెప్పించారు. సంచలనం లేకుండా సజావుగా అవిశ్వాసం గట్టెక్కించారు. శాసనసభ్యుని మనసులో ప్రత్యేక స్థానం సాధించారు

# పునరావాస ప్రజలకు రేషన్ పంపిణీ

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమం తెనాలిలో ఆయన ప్రారంభించారు. తెనాలిలోని చంద్రబాబు నాయుడు కాలనీ, పెదరావూరు తో పాటు కొల్లిపర మండలం తూములూరు గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిపోయిన రాధికా రమేష్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సబ్ కలెక్టర్ సంజనా సినహ, మున్సిపల్ కమిషనర్ రామా అప్పల. నాయుడు., తహశీల్దార్ గోపాలకృష్ణ తదితరులతో కలిసి నిర్వాసితులకు రూ. 3 వేలు ఆర్థిక సాయం, 25 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 649 కుటుంబాలు నిర్వాసితులుగా గుర్తించడం జరిగిందని అన్నారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాల సిద్ధంగా ఉందని అన్నారు. తుఫాన్ తగ్గిన వెంటనే సహాయక చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. తుఫాను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ముందస్తుగా సహాయక చర్యలు చేపట్టినట్లు అందరూ తగిన విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ముందస్తుగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం వల్ల ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడగలిగామని, తుఫాను ప్రభావం వల్ల జరిగే పరిణామాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ కు అంతరాయం జరగకుండా ముందస్తుగా సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. పునరావాస కేంద్రాలకు వచ్చేందుకు కొందరు అవగాహన లేక వెనుకంజ వేశారని, భవిష్యత్తులో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు అందరూ అధికారులకు సహకరించాలని తద్వారా నష్టాన్ని నివారించగలమని ఆయన అన్నారు. పునరావాస కేంద్రాలలో భోజన వసతి తో పాటు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తుఫాను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టి ఎక్కడ ఇబ్బంది తలెత్తకుండా చూడడం జరిగిందన్నారు. 2004 నుండి ఈ కాలనీ అభివృద్ధి అభివృద్ధి చేయడం జరిగిందని, మంచినీటి సరఫరా, రోడ్ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు ఈ ప్రాంతంలో చేసినట్లు గుర్తు చేశారు. తుఫాను ప్రభావం ఈదురు గాలులకు అనేక ప్రాంతాలలో పంట నష్టం జరిగిందని, త్వరలో పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను అన్ని విధాల ఆదుకుంటాం మని అన్నారు . మున్సిపల్ చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక రమేష్ మాట్లాడుతూ తుఫాను ప్రభావం వల్ల ప్రజలకు నష్టం జరగకుండా ఉండేందుకు పురపాలక సంఘం తరపున అధికారులతో కలిసి ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నా, సిబ్బంది ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా అన్సారియా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 4553 కుటుంబాలకు నిర్వాసితులుగా గుర్తించామని వారందరికీ ప్రభుత్వం అందించే నిత్యవసర వస్తువులు, ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని అన్నారు. తుఫాను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా అధికారులను అప్రమత్తం చేసినట్లు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసి నిర్వాసితులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. తుఫానుకు సంబంధించిన ఆయా ప్రాంతాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. సబ్ కలెక్టర్ సంజనా సింహ మాట్లాడుతూ తెనాలి డివిజన్ పరిధిలో తుఫాన్ వల్ల ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించడం జరిగిందని, ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పనిచేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు, ఎంఈ శ్రీకాంత్, ఏపీపీ శ్రీమన్నారాయణ , మున్సిపల్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పలువురు టిడిపి ,జనసేన నాయకులు, కార్యకర్తలు, నిర్వాసితులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మధుమేహం నిరోధం ప్రతిఒక్కరి బాధ్యత

**మధుమేహంపై కరపత్రం ఆవిష్కరణ సభలో డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణ**




**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** దేశంలో వేగంగా వ్యాప్తి చెందుతున్న మధుమేహం నిరోధంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ ఎస్. ఎస్. వి .రమణ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం స్థానిక 2/1 బ్రాడీపేట లోని ఎస్ . హెచ్ .ఓ .సమావేశ మందిరంలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నవంబర్ నెల–"మధుమేహం నిరోధక మాసం "సందర్భంగా ప్రచురించిన మధుమేహం– కారణాలు –లక్షణాలు –నిర్ధారణ పరీక్షలు –చికిత్స విధానాలు –నిరోధక మార్గాలు తదితర అంశాల పైన , నవంబర్ నెలలో ఎస్ . హెచ్. ఓ. లో నిర్వహించే స్పెషలిస్టుల ఉచిత వైద్య శిబిరాలు, శాస్త్రీయ అవగాహన సభల సమాచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ టి.సేవకుమార్ సారధ్యం వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. ఎస్. వి .రమణ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ వయస్సుతో నిమిత్తం లేకుండా మధుమేహంపై దృష్టి సారించాల్సిన అవసరం వచ్చిందన్నారు. ప్రపంచంలో భారతదేశం ,భారతదేశం లో మన రెండు తెలుగు రాష్ట్రాలు మధుమేహ బాధితుల రాజధానిగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .మధుమేహం ఒక మల్టీ సిస్టమిక్ డిసీస్ అని, నిర్లక్ష్యం చేస్తే శరీరంలోని అన్ని అవయవాలపై ప్రభావం చూపుతుందన్నారు. మధుమేహం కాంప్లికేషన్లు చాలా ఆరోగ్య ,ఆర్థిక సమస్యలకు దారితీస్తాయన్నారు. మధుమేహం బారిన పడ్డాక ప్రతి ఒక్కరూ నెల నెలా రక్త పరీక్షలు– వైద్యులు సలహాలు– మందులు –మళ్ళీ రక్త పరీక్షలు–వైద్యుల సలహాలు ఇలా ఒక విష వలయంలో చిక్కుకుపోయి ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా, పని దినాలపరంగా ఎంతో నష్టపోతారని అన్నారు. అందువల్లనే అసలు మధుమేహం బారిన పడకుండా శాస్త్రీయ అవగాహనతో ఆహారం, వ్యాయామం వంటి కొద్దిపాటి ముందు జాగ్రత్తలు తీసుకొని మధుమేహం బారిన పడకుండా కాపాడుకోవాలన్నారు. ఆ లక్ష్యంతోనే సర్వీసెస్ ఆర్గనైజేషన్ ప్రతి సంవత్సరం మధుమేహ నిరోధక మాసం సందర్భంగా అనేక ప్రజా చైతన్య కార్యక్రమాలు, అతి తక్కువ ఖర్చుకి మధుమేహ సంబంధ అన్ని రకాల పరీక్షలు సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. సమావేశంలో పాల్గొన్న ఎన్నారై వైద్యులు డాక్టర్ రాజా మాట్లాడుతూ అమెరికా వంటి దేశాలలో మధుమేహ చికిత్సకు చాలా ఖర్చవుతుంది అన్నారు. అయితే మనదేశంలో అయ్యే ఖర్చు కంటే కూడా అతి తక్కువ ఖర్చుకే సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ ,వ్యాధి నిర్ధారణ పరీక్షలు ,మందులు అందించడం హర్షనీయమన్నారు.సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, డాక్టర్ టీ . సేవకుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో ఒకటవ తేదీ నుండి 30వ తేదీ వరకు అత్యంత తక్కువ ఖర్చుకే కంప్లీట్ హెల్త్ చెకప్– డయాబెటిక్ ప్రొఫైల్ పరీక్షలు అందిస్తున్నామన్నారు. ఈ ప్రొఫైల్లో విటమిన్ డి ,విటమిన్ బి12 ,ఐరన్ ,కిడ్నీ, లివర్, లిపిడ్ ,థైరాయిడ్ ,హెచ్ బి ఎ1సి వంటి ప్రధాన పరీక్షలతో పాటు మొత్తం 86 పరీక్షలు ఉంటాయన్నారు .పరీక్షలు చేయించుకున్న వారికి ఉచిత వైద్య సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు .జిల్లాలో మధుమేహం నిరోధమే లక్ష్యంగా శాస్త్రీయ అవగాహన సదస్సులు , సమావేశాలు నిర్వహించదలచిన వారు 2/1 బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ కార్యాలయంలో సంప్రదించవచ్చునన్నారు. నేడు మధుమేహం ఒక పెద్ద ప్రజారోగ్య సమస్యగా పరిగణించిన నేపద్యంలో ప్రతి ఒక్కరు మధుమేహం నిరోధక ఉద్యమంలో భాగస్వాములు కావాలని డాక్టర్ టి. సేవ కుమార్ కోరారు . కార్యక్రమంలో పాల్గొన్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి .ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ మధుమేహం నేడు ఒక ప్రజారోగ్య సమస్యగా పరిణమించింది అని ,ప్రజలందరూ ఈ అనారోగ్య సమస్యపై దృష్టి సారించాలన్నారు. మధుమేహం నిరోధమే లక్ష్యంగా ప్రజల్లో శాస్త్రీయ అవగాహన కలిగించాలని నవంబర్ నెల అంతా అనేక శాస్త్రీయ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలోఎస్ .హెచ్ .ఓ. మేనేజర్ పి .నిర్మల రాణి,జి.వి. ఎస్ . ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లమడ వాగు కట్టమీద నివసిస్తున్న వారిని

# పరామర్శించిన సిపిఎం నాయకులు



**ప్రత్తిపాడు: మేజర్ న్యూస్:** మొంథా తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలతో పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు తిరిగి వచ్చిన నల్లమడ వాగు కట్టమీద నివసిస్తున్న కుటుంబాల వారిని గురువారం సిపిఎం నాయకులు పరామర్శించారు.సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ పెదనందిపాడు వంతెన వద్ద నల్లమడ వాగు కట్టమీద 40 కుటుంబాల వారు, 25 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారని తెలిపారు. భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు నివాస గృహాల లోకి నీరు చేరి వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వరదలు వచ్చినప్పుడు తాత్కాలికంగా పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు కానీ, వారి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ నివసిస్తున్న వారిలో సగం మందికి ఇళ్ల స్థలాలు గత ప్రభుత్వంలో ఇచ్చారని, మిగతా వారికి ఇవ్వలేదని తెలిపారు. ఇచ్చిన స్థలాలలో మౌలిక వసతులు కల్పన లేదని, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదన్నారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం వాగు కట్టమీద నివసిస్తున్న కుటుంబాల వారికి వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయించి, ఇల్లు నిర్మించాలని కోరారు. పునరావాస కేంద్రాలలో ఉన్న కుటుంబాల వారికి ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం కుటుంబానికి 3,000 రూపాయల ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు ముద్దన వెంకటేశ్వర్లు, పసుపులేటి శేషగిరిరావు, కన్నెగంటి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక తెలిపారు. ఉదయం 11.30 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాలులో నిర్వహించే సమావేశంలో ఎజెండాలో 21 అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్స్ సభ్యులు పాల్గోనాలని ఆమె కోరారు.

# పంటలను పరిశీలించిన సిపిఎం, రైతు సంఘం నాయకులు



**ప్రత్తిపాడు:మేజర్ న్యూస్:** పెదనందిపాడు, కాకుమాను మండలాలలో మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పత్తి, మిరప, వరి పంటలను సిపిఎం, రైతు సంఘాల నాయకులు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ పెదనందిపాడు మండలంలో పత్తి, మిరప పంటలు పూర్తిగా నీట మునిగాయని తెలిపారు. పత్తి పంటకు కౌలు కాకుండా ఎకరానికి 20,000 నుండి 25,000 రూపాయలు, మిరప పంటకు ఎకరాకు 40,000 రూపాయలు పెట్టుబడి పెట్టినట్లు రైతులు తెలిపారని పేర్కొన్నారు.ఈ పెట్టుబడి మొత్తం నష్టపోయామని రైతులు తెలిపారన్నారు. కాకుమాను లో వరి ప్రధానంగా సాగు చేసారని కౌలు కాకుండా 20,000 రూపాయల వరకు ఖర్చు పెట్టారని, భారీ వర్షాలతో దిగుబడి తీవ్రంగా తగ్గుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారుల చేత నష్టపరిహారం అంచనా వేయించి పరిహారం అందించాలని కోరారు. మండలంలో నక్క వాగు, మేకల వాగు పొంగడంతో కొప్పర్రు, అన్నపర్రు, వరగాని గ్రామాలలో పంటలు, లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురి అయ్యాయని తెలిపారు. నల్లమడ వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని కొండపాటూరు, అప్పాపురం గ్రామాల మధ్య నల్లమడ వాగు కు గండిపడి 1,000 ఎకరాలలో వరి పంటకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. నల్లమడ వాగు ఆధునీకరణ పనులు చేపట్టాలని సిపిఎం, రైతు సంఘాల నాయకులు ఎప్పటినుంచో ఆందోళన చేస్తున్నాయని తెలిపారు. వెంటనే నల్లమడ వాగు ఆధునీకరణ పనులు చేపట్టి ముంపు బారి నుండి కాపాడాలని కోరారు. నక్క వాగు, మేకల వాగు లలో జంగిల్ క్లియరెన్స్ చేపట్టి నీటి పారుదల సక్రమంగా ప్రవహించేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, కాపు వెంకటసుబ్బారావు, కన్నెగంటి చందర్రావు, పసుపులేటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.




# వివిఐటియూలో ఐక్యా 2కే25

**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటి నందు ఐఈటీఈ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఐక్యా 2కే25 సాంకేతిక సదస్సు ఘనంగా ప్రారంభమైనట్లు విశ్వవిద్యాలయం ప్రొ చాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు ఈ సదస్సు ప్రారంభ కార్యక్రమానికి సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ సి.హెచ్ దినేష్ రెడ్డి ఐఆర్ఎస్ఈఈ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సదస్సులో 30కళాశాలకు చెందిన 1400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సదస్సులో కోడ్ వర్డ్, స్పెల్ బిడ్, ఐక్యా ఇన్నోవేషన్ హాక్ థాన్, హాగ్వార్ట్స్ హంట్ వంటి 15 సాంకేతిక అంశాలలో పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సి. హెచ్ దినేష్ రెడ్డి ఐఆర్ఎస్ఈఈ మాట్లాడుతూ విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్ మరియు టెక్నికల్ స్కిల్స్ పై దృష్టిసారించాలని తెలిపారు. గేట్ పరీక్ష మరియు యూపిఎస్సి పరీక్షలను లక్ష్యంగా చేసుకుని నియామకాలు పొందాలని సూచించారు. అనుకున్న లక్ష్యాలు సాధించేవరకూ నిరంతరం శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమములో అకడమిక్ డీన్ డాఎం కె.గిరిబాబు, ఈ.సీ.ఈ విభాగాధిపతి డా? ఎమ్.భానుమూర్తి ఐఈటీఈ విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# తుఫానుతో రైతాంగానికి తీవ్ర నష్టం

**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం రైతులకు పంటల భీమా ఉచితంగా చేయించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధి బృందంతో కలసి తెనాలి, కొల్లిపర మండలాల్లోని పలు గ్రామాల్లో పర్యటించారు. రైతులను కలసి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెనాలిలోని సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ లో రెండు సార్లు ఎదబెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని ఇప్పుడు తుఫాన్ కారణంగా వరి చేతి కి వస్తుందా లేదా అన్న అనుమానం కలిగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంతవరకు ఏ అధికారి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకో లేదని తెలిపారు. వరికి రూ. 25 వేల రూపాయలు అరటి పసుపు కూరగాయ తోటలు కు రూ. 50వేలు ఇవ్వాలని ప్రభాకర రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి యార్లగడ్డ బ్రహ్మేశ్వర రావు జిలుగు ముక్కంటి కూడా పాల్గొన్నారు.



## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో

# ఘనంగా శాంతి కళ్యాణ మహోత్సవం





**దుగ్గిరాల, మేజర్ న్యూస్** .దుగ్గిరాల గ్రామం లోని రైలుపేట మార్కెట్ యార్డ్ సమీపంలో గల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు గురువారం శాంతి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది .ప్రతి నెల వచ్చే శ్రవణ నక్షత్రంను పురస్కరించుకొని స్వామివారికి శాంతి కళ్యాణాన్ని నిర్వహించారు .కళ్యాణంలో గ్రామానికి చెందిన వంకదార సుబ్బారావు హరి లక్ష్మి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు .అర్చకులు సాకేత్ ,వేదాంతం రామచంద్రలు వేదమంత్రాలు నడుమ స్వామివారికి కళ్యాణాన్ని నిర్వహించారు .ఉదయం స్వామివారికి విశ్వక్షణ పూజ, పుణ్యాహవాచనం ,విశేష ఆరాధన చేశారు. గ్రామంలోని మహిళలు భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు భక్తులకు పసుపు కుంకుమలతో పాటు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. తదనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వాస్తవ విలువ ఆధారంగా మార్కెట్ విలువ సవరణలు ప్రతిపాదించండి

### జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జిల్లాలో భూముల మార్కెట్ విలువల సవరణ ప్రతిపాదనలు వాస్తవ ధరల ఆధారంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తన కార్యాలయంలో గురువారం మార్కెట్ విలువల సవరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు భూసేకరణ కోసం రైతులకు చెల్లించే పరిహారం మార్కెట్ విలువపైనే ఆధారపడుతుందన్నారు. రైతుల ప్రయోజనాలు, రాష్ట్ర ఆదాయం వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డీ. ఆర్.వో ఏకా మురళి లకు, పల్నాడు జిల్లా మరియు గుంటూరు జిల్లాల రిజిస్ట్రార్లు రాంకుమార్, ప్రసాద్ లు పాల్గొన్నారు.

# ఊపిరి పీల్చుకుంటున్న అధికారులు, ప్రజలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్.** గత ఐదు రోజులుగా మండల ప్రజలను భయభ్రాంతు లకు గురి చేస్తున్న తుఫాన్ బెడద తీరడంతో మండల అధికారులు, ప్రజలు గాలి పీల్చుకుంటున్నా.రు. తుఫాను ప్రభావం అధికంగా ఉంటుందని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా అధికారులు ఆదేశించడంతో మండల అధికారులు పగలు రాత్రులు అనే భేదం లేకుండా లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు .మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ ఐ.సునీత ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, ఎస్సై ఐ.ఎస్ వెంకట రవి లు గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తుఫాను నేపథ్యంలో మండలంలోని ఈ మని, పెద్ద కొండూరు, చిలువూరు, దుగ్గిరాల ప్రాంతాల్లోని 72 కుటుంబాలకు సంబంధించి 16 8 మంది ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వసతి సదుపాయాలను ఏర్పాటు చేశారు .ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసి అధికారులు సమన్వయంతో తుఫాను బెడద లేకుండా తగు చర్యలు తీసుకున్నారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ మంగళగిరి నియోజకవర్గ వర్గం నుండి చిల్లపల్లి శ్రీనివాసరావులు. పునరావస్ కేంద్రాల్లో సందర్శించి వసతి సదుపాయాలను ఏర్పాటులను అడిగి తెలుసుకున్నారు అంతేగాక పునరావస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు స్వయంగా.భోజనమును వడ్డించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్తి ప్రాణ పంట నష్టం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి అన్ని ఏర్పాట్లు చేయడంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు కునుకుతియకుండాతగు చర్యలు తీసుకున్నారు. మండలమునకు నియమించిన ప్రత్యేక అధికారితో పాటు మండల అధికారులు కూడా రాత్రంతా పునరావాస కేంద్రాల్లో ఉంటూ మండల గ్రామాలను సందర్శించి, తదుపరి మరుసటి రోజున వారితో పాటు కేంద్రాల్లోనే అల్పాహారాన్ని కూడా తీసుకుని ప్రజలతో మమేకమయ్యారు పంట పొలాలకు తుఫాన్ బెడద లేదన్నట్లుగా రైతుల నోట వినవొస్తుంది. మండలంలోని చిలువూరు పెద కొండూరు దుగ్గిరాల ఈమని గ్రామాల్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల నుండి తుఫాను తీరం దాటడంతో ప్రజలు తమ ఇళ్ళకు తరలి వెళ్లడంతో మండల అధికారులు ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.

# వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ



**ప్రత్తిపాడు:మేజర్ న్యూస్:** మొంతా తుఫాన్ వలన దెబ్బ తిన్న వరద బాధితులకు ప్రత్తిపాడు మండలం కోయవారిపాలెం పునరావాస కేంద్రం లో ఉన్న వారికి 25 కేజీ ల రైస్ , కందిపప్పు - కేజీ ,పామాయిల్ 1 లీటర్, ఉల్లిపాయలు- 1కేజీ, బంగాళదుంప-1%ఎస్త్ర%, పంచదార - 1కేజీ, ప్రభుత్వం సహాయం అందిస్తున్న నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు స్థానిక శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు. గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమం లో ప్రత్తిపాడు నియోజవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ అధికారులు, కూటమి నాయకులు సమర్థవంతంగా తుఫాన్ ప్రభావంని ఎదుర్కొన్నారు. కేంద్రం ముందుగానే సూచించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రియాక్ట్ అయ్యి నారా లోకేష్ కూడా ఆర్టిజీస్ కేంద్రం లో ఉండి పరిశీలించారు. పేదలను కన్న బిడ్డలుగా చూసుకోవడమే కూటమి ప్రభుత్వం లక్య అని ప్రతి గ్రామం లో గ్రామ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో తుఫాన్ ప్రభావం వలన ఎంత మేర నష్టం జరిగింది అంచనా వేయాలని రేపు గుంటూరు లో ప్రజాప్రతినిధులు, అధికారుల సమావేశం ఏర్పాటు చేసి వారిని నష్ట నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గడిపూడి సుబ్బమ్మని పరామర్శించిన న్యాయవాదులు

**గురజాల మేజర్ న్యూస్:** కె వి నాగార్జున న్యాయవాది గుమస్తా గడిపూడి ఆదినారాయణ అమ్మ గడిపూడి సుబ్బమ్మ నిన్న రాత్రి స్వర్గస్తులైనందున వారి పార్థివ దేహాని కి పూల మాల వేసి నివాళులర్పించిన బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చితీరాల కోటేశ్వరరావు జిల్లా కోర్టు ఏ పి పి కందిమళ్ళ సూర్యరాజు మాజీ సర్పంచ్ గడిపూడి చెన్నయ్య న్యాయవాది కర్రా చిన కోటేశ్వరరావు చల్లా అనిల్ న్యాయవాది గుమస్తాల సంఘం అధ్యక్షుడు కర్రా గిరిబాబు గుమస్తాలు సుందరగిరి సాయబా కత్తి బాబు మొండ్రు దుర్గ బాలు సుధాకర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# మండల గ్రామాల్లో పారిశుధ్య పనులను వేగవంతం చేస్తున్న అధికారులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్** .మండలంలో తుఫాను ప్రభావంతో రోడ్లు పైన నిలిచిన నీటి వల్ల బ్యాక్టీరియా వైరస్ , వృద్ధి చెందకుండా ఉండేందుకుగాను ,ఎటువంటి అంటురోగాలు సంభవించకుండా గ్రామాల్లో పారిశుధ్య పనులను చేయడానికి అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. దుగ్గిరాల .మండల ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు ,డిప్యూటీ ఎంపీటీవో కేజే నెహ్రూ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రేవేంద్రపాడు తుమ్మపూడి గ్రామాల్లోని దళితవాడలో రోడ్ల వెంబడే బ్లీచింగ్ చల్లుతున్నారు .గ్రామాల్లో అంట రోగాలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలియజేశారు పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో లోతట్టు ప్రాంతాల్లో రోడ్ల పైన నీరు నిలవకుండా, డ్రైనేజీలను శుభ్రపరుస్తూ పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తున్నారు.

## నష్టపరిహారం నివేదికలు సిద్ధం చేయాలి:



**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** మొంథా తుఫాను నష్టపరిహారం నివేదికలు త్వరితగతిన సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పేర్కొన్నారు, గురువారం స్థానిక కలెక్టరేట్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా తుఫాను నష్ట గణన ప్రక్రియ అంశంపై జిల్లాలోని అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను బాధితులకు నష్టపరిహారం అందించడంలో అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి సంబంధిత రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పరిశీలన జరిపి వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు, నివేదికల సిద్ధం చేసినచో ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి నిధులు మంజూరు చేయడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు, విద్యుత్ శాఖ, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ, వ్యవసాయ, ఉద్యానవని శాఖ అధికారులు సమగ్ర రిపోర్ట్ అందజేయాలని ఆదేశించారు, జిల్లా నిధుల నుండి కూడా మొంథా తుఫాను బాధితులకు నష్టపరిహారం అందజేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. తుఫాన్ వలన నష్టపోయిన గృహాలు తప్పులు లేకుండా నివేదికలు అందజేయాలని, ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో ఎన్ని కల్వర్టులు దెబ్బతిన్నాయి, నివేదికల సిద్ధం చేయాలని, ఇరిగేషన్ ఆధ్వర్యంలో ఎన్ని చెరువులు , మరమత్తు పనులు చేపట్టాలో ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఎన్ని రోడ్లు మరమత్తు పనులు చేపట్టాలో, విద్యుత్ శాఖ వలన ఎంత మేర నష్టం జరిగిందో, పశుసంవర్ధక, పంటలు ఎంత నష్టం జరిగిందో, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏ ఏ మండలాలలో ఎంత నష్టం జరిగిందో నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు, . కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖలు అధికారులు పాల్గొన్నారు.

# అధైర్యం వద్దు.. ప్రతి గింజ కొంటాం

## మంత్రి నాదెండ్ల



**తెనాలి, మేజర్ న్యూస్:** రైతులు అధైర్యం వద్దు ప్రతి గింజ కొంటాం అని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తెనాలి మండలం పెదరావూరు గ్రామంలో మొంథా తుఫానుకు దెబ్బతిన్న వరి పొలాలను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి మంత్రి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తాలు ఎక్కువ వస్తుందని, పంటకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 24 వేల హెక్టార్ల పంట నీటి ముంపుకు కారణంగా దెబ్బతిందని, తెనాలి నియోజకవర్గంలో ఆరు వేల హెక్టార్ల పంట దెబ్బతిందన్నారు. రైతు బాధ వర్ణనాతీతం అన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. రైతుకు భరోసా లభిస్తుందని చెప్పారు. రైతులు తరచూ తుఫాను వల్ల నష్టానికి గురవుతున్నారని, ఈ తరుణంలో ఉద్యాన పంటలకు మారాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఇతర జిల్లాల్లో ఆయిల్ పామ్, కోకో వంటి వాణిజ్య పంటలకు మళ్లడం జరిగిందని చెప్పారు. ప్రతి గింజ కొంటామని, రైతుకు మద్దతు ధర ఇస్తామని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో నగదు చెల్లింపు జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇ క్రాప్ బుకింగ్ కు ఏర్పాట్లు చేస్తామని, కౌలు రైతులకు ఎటువంటి సమస్య లేకుండా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, ఇంచార్జ్ ఏడిఏ విజయబాబు, ఏవో సుధీర్ బాబు, స్థానిక నాయకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాక

**గుంటూరు:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం జిల్లాకు విచ్చేస్తున్నారు. మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జరిగే "సర్దార్ ఏ150" యూనిటీ మార్చ్" ర్యాలీలో పాల్గొంటారు. అనంతరం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయానికి వెళతారు. ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ కిరణ్మయి దేవిరెడ్డి తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ సమైక్య దినోత్సవం) ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ప్రభుత్వ మహిళా కళాశాల వరకు సాగుతుందని తెలిపారు.



## విద్యార్థులను ఆకట్టుకున్న పోలీస్ ఓపెన్ హౌస్

**తెనాలి, మేజర్ న్యూస్ :** పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా తెనాలిలో పోలీసులు శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సీఐలు విద్యార్థులకు పోలీసు విధి నిర్వహణ తీరు, అధికారుల వివరాలు, సమాచార వ్యవస్థ, పోలీసు ఆయుధాల వినియోగం వంటి వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టణ సీఐలు మల్లికార్జునరావు, రాములు నాయక్, సాంబశివరావు, రూరల్ ఎస్ఐ ఆనంద్, పలువురు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన బలసాని

**ప్రత్తిపాడు:మేజర్ న్యూస్:** ప్రత్తిపాడు నియోజకవర్గం, కాకుమాను మండలంలోని, అప్పాపురం మరియు రేటూరు గ్రామాల పరిధిలో, ఇటీవల తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా, నల్లమడ వాగు నుండి వచ్చే వరద నీరు పంటపొలాల్లోకి చేరి సుమారు 4000 వేల నుండి 5000 వేల ఎకరాలకు పైగా పంటలు దెబ్బతిన్నాయని ప్రత్తిపాడు వైసీపీ నియోజకవర్గం సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ అన్నారు. గురువారం కాకుమాను మండల పరిధిలోని రేటూరు, అప్పాపురం గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బలసాని కిరణ్ మాట్లాడుతూ, నష్టపోయిన ప్రతి రైతుకూ తక్షణ నష్టపరిహారం చెల్లించాలని, అలాగే ఇన్పుట్ సబ్సిడీ పూర్తి స్థాయిలో అందించాలి అని డిమాండ్ చేశారు మరియు పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి సరైన వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, ప్రత్తిపాడు %๑% తెనాలి నియోజకవర్గ పరిశీలకులు షేక్ గులాం రసూల్ గారు మరియు కాకుమాను మండల, అప్పాపురం, రేటూరు గ్రామాల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు మరియు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ దాడుల్లో వ్యభిచారం, లాటరీ ముఠా గుట్టురట్టు

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** పోలీస్ టాస్క్ ఫోర్స్ నిర్వహించిన ప్రత్యేకంగా దాడుల్లో గుంటూరు పట్టణంలో వ్యభిచారం, సింగల్ నెంబర్ లాటరీ గుట్టు రట్టు చేశారు. గురువారం నిర్వహించిన ఈ దాడుల్లో కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటూరు వారి తోటలోని ఓ హోటల్లో వ్యభిచారం నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు మహిళలు, నలుగురు విటులను అరెస్ట్ చేశారు. పాత గుంటూరు నందివెలుగు రోడ్డు మసీదు వద్ద సింగిల్ నెంబర్ లాటరీ నిర్వహిస్తున్న మోహన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి రూ. 1940 స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహిస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు.



## మదీనా ట్రస్ట్ ఆధ్వర్యంలో సరుకులు కూరగాయలు పంపిణీ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న రూరల్ ఎస్సై కిషోర్



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్** గురువారం నరసరావుపేట మండలం ములకలూరు గ్రామంలో. మదీనా ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్. మహమ్మద్ ఉమర్ ఆధ్వర్యంలో. మొన్న తుఫాను వరద బాధితుల కు 200 మందికి వృద్ధులు వితంతువులకు కూరగాయలు, సరుకులు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. నరసరావుపేట రూరల్ ఎస్సై కిషోర్ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ ములకలూరు గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు మండల నాయకులు. కంచేటి సుబ్బారావు షేక్ ఖాసింసా దేగలు బాలా ఎక్స్ ప్రెసిడెంట్ గేరా ఫ్యాన్ క్లీన్,అబ్బూరి వెంకట్రావు మద్దాల రమేష్ షేక్ మస్తాన్వలి, షేక్ హసనా తదితరులు ములకలూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో ఆయుధాల ప్రదర్శన

## జైన్ హై స్కూల్ విద్యార్థుల ప్రత్యేక సందర్శన

**గుంటూరు,విద్య మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గుంటూరు పోలీస్ కళ్యాణ మండపంలో ఆయుధాల ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనను జిల్లా పోలీస్ అధికారి (ఎస్పీ) వకుల్ జిందాల్ ప్రారంభించారు. పోలీస్ శాఖ తమ సిబ్బందికి అందుబాటులో ఉన్న ఆధునిక తుపాకులు, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, కమ్యూనికేషన్ పరికరాలు, బాంబ్ డిటెక్షన్ పరికరాలు, సెక్యూరిటీ సామగ్రి వంటి వివిధ రకాల ఆయుధాలను ఈ ప్రదర్శనలో ప్రదర్శించింది. ఈ కార్యక్రమంలో మొదటగా పోలీస్ శాఖ ఆహ్వానం మేరకు గుంటూరు నగరంలోని ప్రముఖ విద్యా సంస్థ జైన్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో వచ్చిన విద్యార్థులు పోలీస్ శాఖ ప్రదర్శనను ఆసక్తిగా వీక్షించారు. పోలీస్ అధికారులు ఆయుధాల ఉపయోగ విధానాలు, వాటి ప్రాముఖ్యత, దేశ భద్రతలో పోలీస్ శాఖ పాత్ర, మరియు ప్రజా రక్షణ కోసం అధికారులు ఎదుర్కొనే సవాళ్లు వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్ర వివరణ ఇచ్చారు. విద్యార్థులు తమ ప్రశ్నలను అడిగి, పోలీస్ సిబ్బందితో ప్రత్యక్షంగా సంభాషించడం ద్వారా ఆసక్తికరమైన అనుభవాన్ని పొందారు. ఈ సందర్భంగా జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్నా మాట్లాడుతూ, పోలీస్ శాఖ సమాజ భద్రతకు అంకితభావంతో పనిచేస్తుందని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, మరియు ప్రజా సేవాభావం పెంపొందుతాయని తెలిపారు. ఆయన పోలీస్ శాఖ ఆహ్వానానికి ధన్యవాదాలు తెలుపుతూ, విద్యార్థులు సమాజ సేవలో పోలీసుల కృషిని సమీపంగా చూడగలిగిన ఈ అవకాశాన్ని విలువైనదిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జైన్ హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు పోలీస్ శాఖ కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి విద్యాపరమైన కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని అభిలషించారు. మొత్తం మీద, పోలీస్ శాఖ నిర్వహించిన ఆయుధాల ప్రదర్శన విద్యార్థుల్లో కొత్త అవగాహనను, భద్రతా దృక్పథాన్ని, మరియు దేశ సేవా ప్రేరణను నింపింది. జైన్ హై స్కూల్ విద్యార్థుల సందర్శన ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# తుఫాను ప్రభావ నిరాశ్రయులకు ఆహారం పంపిణీ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన **'మొంథా'** తీవ్ర తుఫాను విస్తృత నష్టాన్ని కలిగించింది. గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలు, కాలువలు పొంగడం, వరదలు పలు జిల్లాల్లో దెబ్బ తీశాయి. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలో మాత్రమే కాకుండా, విస్తరించిన ప్రాంతాల్లో ప్రాణ నష్టం జరగకుండా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు రక్షణ చర్యలు చేపట్టారు. తుఫాను ప్రభావంతో నిరాశ్రయులైన పేదలకు ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా తన నిధులతో తక్షణమే భోజన సదుపాయం కల్పించారు తుఫాను ఉద్రిక్తతలు మొదలైన రోజు నుంచే డాక్టర్ అరవింద బాబు సేవా భావాన్ని ప్రదర్శించారు. నరసరావుపేటలోని టిట్కో హౌసెస్ దగ్గర చిలకలూరిపేట రోడ్‌లో వరద ముంపుకు గురైన కుటుంబాలకు మొదటిగా ఆహార పదార్థాలు, వేడి భోజనం అందించారు. ఇక్కడి లోతట్టు ప్రాంతాల్లో నివసించే పేదలు, కార్మికులు ప్రధానంగా బాధితులు. అలాగే, ఎస్ ఆర్ కే టి కాలనీ, చంద్రబాబు నాయుడు కాలనీ, లింగంగుంట్ల ఎస్టి కాలనీల్లో వర్షాలతో తడుస్తూ వరదలు పొంగిన ప్రాంతాల్లో ఉండి భయపడిన ప్రజలకు భోజనం, నీరు, మందులు అందించేలా ఏర్పాటు చేశారు. "ప్రభుత్వ సహాయం చేరే వరకు ప్రజలు ఆకలి, దాహంతో బాధపడకూడదు. ఇది నా బాధ్యత" అని డాక్టర్ అరవింద బాబు చెప్పుకొచ్చారు తుఫాను ప్రభావంతో నరసరావుపేట, సత్తెనపల్లి ప్రాంతాల్లో కాలువలు ఉధృతంగా పొంగి రోడ్లపై నీరు ప్రవాహించడం, వేలాది ఎకరాల పంటలు మునిగిపోవడం జరిగాయి. ఈ నేపథ్యంలో డాక్టర్ అరవింద బాబు రాత్రిబవళు ౹ పర్యటించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా స్థానిక అధికారులు, కార్మికులతో కలిసి పనిచేశారు. ప్రాణ నష్టాలు జరగకుండా అనేక రక్షణ ఏర్పాట్లు చేపట్టారు. ఇది మాత్రమే కాకుండా, తన వైద్య పరిజ్ఞానంతో బాధితులకు ప్రాథమిక చికిత్సా సదుపాయాలు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల నష్టాలను అంచనాలు వేయండి : కలెక్టర్ కృత్తికా శుక్ల



**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మత్స్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

సమీక్షా సమావేశంలో మత్స్య శాఖలో అమలవుతున్నటువంటి వివిధ పథకాలు పైన చర్చించారు. అందులో భాగంగా 1. మైనర్ ఇరిగేషన్ చెరువులకు సంబంధించిన మత్స్య సహకార సంఘాలకు కనిష్ట ధరలకు లీజుకి ఇచ్చుట. 2. జిల్లాలోని 3300 ఎకరాలకు చాపలు మరియు రొయ్యల పెంపకం దారులకు లైసెన్సులు మంజూరు చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించుట. 3. జిల్లా వ్యాప్తంగా 1500 మందికి మంచినీటిలో వేట చేసుకునే మత్స్యకారులకు లైసెన్సులు జారీ చేయుట. 4. ప్రభుత్వం 1.50 పైసలకే / యూనిట్ నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయుట. 5. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా జిల్లాలోని మత్స్యకారులకు పలు రకాల సబ్సిడీ పథకాలను అందజేయుచున్నామని జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్.సంజీవ రావు వివరించారు. ప్రస్తుతం మొంథా తుఫాన్ వల్ల మత్స్యకారులు ఎవరైనా పడవలు మరియు వలలకు నష్టం వాటిల్లినట్లయితే పారదర్శకంగా ఎన్యూమరేషన్ చేయవలెనని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసంనేడు ప్రజాదర్బార్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం లో **'ప్రజాదర్బార్'** నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

# 'మొంథా' తుఫాను నష్టంపై అధికారులతో పరిశీలించిన జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్: 'మొంథా'** తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో జరిగిన నష్టాన్ని అధికారులతో కలిసి **"ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవి ఆంజనేయులు గారు గురువారం నాడు నూజెండ్ల మండలంలో పర్యటించి పరిశీలించారు."** పువ్వాడ గ్రామం లో తుఫాన్ వల్ల తీవ్రంగా దెబ్బతిన్న రోడ్లను సందర్శించి నీటి ప్రవాహానికి కోతకు గురైన రోడ్లు రోడ్ల మరమ్మతుల ప్రభుత్వానికి నివేదించాలని చీఫ్ విప్ జీవి గారు అధికారులను ఆదేశించారు. వర్షానికి, ఈదురు గాలులకు తెగిపోయిన కరెంటు తీగలు, విరిగిన, ఒరిగిన కరెంటు స్తంభాలను ఆయన పరిశీలించారు. విద్యుత్ స్తంభాలు నేలకు వరికి



విద్యుత్తు సరఫరా నిలిచిపోయి గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే యుద్ధ ప్రాతిపతిన మరమ్మత్తులు చేయించి గ్రామాలకు కరెంటు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఉప్పలపాడు, తలార్లపల్లి, గొల్లపాలెం, గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ **"మక్కెన మల్లికార్జున రావు గారు"** కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలి



**ప్రత్తిపాడు మేజర్ న్యూస్ :** ఎమ్ ఆర్ పి ఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ అన్న పిలుపు మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గావాయి గారిపై జరిగిన బుటు దాడి ఘటనపై హైదరాబాద్ లో నవంబర్ 1 వ తేదీన నిరసన కార్యక్రమం ను విజయవంతం చేయాలని ఎమ్ ఆర్ పి ఎస్ పెదనందిపాడు మండల అధ్యక్షులు వరగాని కైసరు మాదిగ అన్నారు. గురువారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్ లో చలో హైదరాబాద్ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఎమ్ ఆర్ పి ఎస్, ఎమ్ ఎస్ పి నాయకులు కారుమూరి అంకయ్య మాదిగ, పాలేపు రమేష్ మాదిగ, తోడేటి రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ కి దెబ్బతిన్న రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయించాలి



**సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** గురువారం సిపిఐ ఆధ్వర్యంలో చిలకలూరిపేట బ్రిడ్జి కింద ఉన్నటువంటి భావ పేట దగ్గర మోతా తుఫాను వల్ల పెద్ద గొయ్యి ఏర్పడిందని దానివల్ల నీళ్లు ఎటు పోయే పరిస్థితి లేదని వెంటనే నీటిని తొలగించాలని గుంతలను యుద్ధ ప్రాతిపదికన పోడ్చాలని నీరసనాతెలియజేయడం జరిగింది మోత తుఫాను వల్ల పెద్ద ఎత్తున వర్షం పడటం వల్ల గుంతల మయంగా నరసరావుపేట పట్నం తయారైందని ఎమ్మెల్యే సర్వ తీసుకొని తక్షణమే మున్సిపల్ అధికారులతో గుంతలన్నీ బూడిపించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు విజ్ఞప్తి చేశారు దీనివల్ల ప్రజల నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఎక్కడ నీరు అక్కడ నిలువ ఉందని నీటిని తొలగించాలని గుంతలను పూడ్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు సిపిఐ నాయకులు అరుణ్ వెంకయ్య నాగేశ్వరావు మధు హేమంత్ నాని తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులకు అండగా నిలిచిన మాల మహానాడు నాయకులు



**మాచర్ల మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా కురుస్తున్న మొంథా తుఫాన్ నేపథ్యంలో మాచర్ల మండలం విజయపురిసౌత్ డౌన్ మార్కెట్ కు చెందిన గండిబోయిన గౌరమ్మ, పద్మ, నీలపు రాజులకు చెందిన గృహాలు జలమయం అయ్యాయి. తుఫాన్ బీభత్సంతో గౌరమ్మ పద్మాల గృహం కూలిపోగా రాజుకు చెందిన పూరిగుడిసె నీటిమయం అయింది. ఈ నేపథ్యంలో మాల మహానాడు జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్, గోదా జాన్ పాల్ ఆదేశాల మేరకు మాచర్ల నియోజకవర్గ ఉద్యోగస్తులు సంఘం అధ్యక్షులు చింతమళ్ల శ్రీనివాసరావు నేతృత్వంలో స్థానిక మాల మహానాడు అధ్యక్షులు చింతమళ్ల యాకోబు, ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి విజయ్, వైస్ ప్రెసిడెంట్ చింతమళ్ల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో సహాయక చర్యల్లో భాగంగా టార్పాలిన్ పట్టాలను బుధవారం అందించారు. అలాగే వీరితోపాటు స్థానిక సీ టైప్,డీ టైపు, ఫిల్టర్ హౌస్ ఏరియాలోని పలువురు పేదలకు టార్పాలిన్ పట్టాలను తమవంతుగా అందించి అండగా నిలిచారు. తుఫాన్ సమయంలో తమ వంతు సహకారం అందించి అండగా నిలిచిన మాల మహానాడుకు పలువురు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మాల మహానాడు సభ్యులు రవికుమార్, గంట పద్మారావు, అందే రాంబాబు, గుర్రం యోహాను, సాతులూరి హరీష్, శ్రీనివాస్ (పండు),కలుకూరి నాగేంద్రబాబు, జై రావు, సాల్మన్, గోపి పలువురు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కాంగ్రెస్నా పార్టీ తెనాలి నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ చందు సాంబశివుడు డిమాండ్ చేశారు. నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో ఆయన గురువారం పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. నెలపాడు గ్రామం లో నీట మునిగిన వరిపంటను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ రైతు బాధలు వర్ణనాతీతం అన్నారు. రైతులకు నష్టపరిహారం అందించాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేశిధర్, తెనాలి టౌన్ ఉపాధ్యక్షులు గుర్రం ద్యారక శ్రీనివాస్, పెనుగొండ శివకుమార్, పి స్టీవెన్ బాబు, భీమా రమేష్, బి శ్రీను ఎన్ మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## అంటు వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు: కమిషనర్ పోలీస్ శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను అనంతరం వర్షాల వలన నగరంలోని ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని, ఎక్కడైనా నీరు నిలిచి ఉంటే బెయిల్ అవుట్ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ చుట్టగుంట దగ్గరలోని మురికిపేట, ఏటి అగ్రహారం ప్రాంతాలను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ మురికిపేటలో తక్షణం వర్షం నీటిని బెయిల్ అవుట్ చేసి, అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎక్కదా వర్షపునీరు, చెత్త లేకుండా శుభ్రం చేయాలన్నారు. వర్షపు నీరు ఆగిన్న ప్రాంతాల్లో మలాథిన్ పిచికారీ చేయాలని, ఆయిల్ బాల్స్ వేసి దోమల లార్వా వృద్ధి చెందకుండా చూడాలన్నారు. శుభ్రం చేసిన ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలని తెలిపారు. వర్షం వలన పాడైనా రోడ్లు, మురుగునీటి కాలువల ను మరమ్మత్తు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఎస్ఎస్ అంగడి రాజేష్, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తక్షణ సాయం అందించిన సీఎం కు ధన్యవాదాలు: మేయర్ రవీంద్ర



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ వలన ఇబ్బంది పడిన ప్రజలకు తక్షణం సహాయంగా నిత్యావసర సరుకులు, ఆర్ధిక సహాయం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి గుంటూరు నగరపాలక సంస్థ తరుపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గురువారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మొహమద్ నసీర్ లతో కలిసి అంకమ్మనగర్, చౌత్రా సెంటర్లలో తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అందించిన నిత్యావసర వస్తువుల కిట్లను అందించారు. మేయర్ మాట్లాడుతూ తుఫాన్ అనంతరం వెంటనే ప్రభావిత కుటుంబాలకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉండడం బాధితులకు ఎంతో భరోసాని ఇస్తుందన్నారు. స్థానిక చుట్టగుంట సెంటర్ లోని మురికిపేట వాసులు గత 3 నెలల నుండి వర్షాల వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి ప్రస్తుతం తుఫాన్ వలన మరింత ఇబ్బందులు లేకుండా చుట్టగుంట పోలేరమ్మ గుడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంకి తీసుకెళ్లి సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు వారికి ప్రభుత్వం అండగా నిలిస్తే వారు కోలుకోవడానికి వీలు కల్గుతుందన్న లక్ష్యంతోనే ప్రభుత్వం సత్వర సహాయం ప్రకటించిందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, తుఫాన్ నేపథ్యంలో జిఎంసి పరిధిలో 25 పునరావాస కేంద్రాల ద్వారా షుమారు 808 కుటుంబాలకు చెందిన 2222 మందికి షెల్టర్ కల్పించామన్నారు. నగరంలో రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు, నగరపాలక సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది సమన్వయంతో ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చేయగలిగామన్నారు. క్విక్ రియాక్షన్ బృందాల ద్వారా సమస్య తలెత్తిన వెంటనే స్పదించడం జరిగిందన్నారు. తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మాట్లాడుతూ తుఫాన్ బాదితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రాధమికంగా తక్షణం నిత్యావసర సరుకులు, ఆర్ధిక సాయం చేయడం వారికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని ప్రజలకు అండగా నిలవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి సాటి మరొకరు ఉండరన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, కార్పొరేటర్లు అడకా పద్మావతి, ఖాజా మొహిద్దీన్ చిష్టి, ఈరంటి వరప్రసాద్, గుంటూరు పశ్చిమ, తూర్పు తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, సుభాని, నోడల్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నాం : ఎమ్మెల్యే నజీర్



- ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చూశాం
- తుపాను బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- హాజరైన మేయర్ కోవెలమూడి నాని, కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** తుపాను నేపథ్యంలో రాష్ట్ర ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక చౌత్రా సెంటర్ లోని పాల కేంద్రం వద్ద పునరావాస కేంద్రంలో నిర్వాసితులకు మేయర్ కోవెలమూడి నాని, కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ఎమ్మెల్యే నసీర్ గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుపాను నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకొని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో భోజన వసతి, మంచినీరు, పాలు సదుపాయాలు కల్పించామని వెల్లడించారు. తుపాను ప్రభావ ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం పెద్ద మనస్సుతో చర్యలు చేపట్టిందని వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు గారు అర్ధరాత్రి సమయంలో కూడా రాష్ట్రంలో తుఫాను ప్రభావాన్ని పరిశీలిస్తూ అధికారులకు, నాయకులకు దిశానిర్దేశం చేశారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో రేయింబవళ్లు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పరిస్థితిని సమీక్షించానని స్పష్టం చేశారు. అందుకే రాష్ట్రంలో ఆస్తి, ప్రాణ లేకుండా చేయగలిగామని తెలిపారు. ఒక కుటుంబానికి రూ.3 వేలు, ఒక వ్యక్తికి రూ.1000 చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు రూ.3 వేలు విలువ చేసే నిత్యావసర సరుకుల కిట్లను అందించామని అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 25 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుపానుకు చిత్తశుద్ధితో పని చేసిన అధికారులకు, పార్టీ నాయకులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షైక్ షజిలా, కార్పొరేటర్ చిష్టి, మొహమ్మద్ హాఫీజ్, డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ సలీం, కొణిదె దుర్గ, ఎస్ఎస్ పి జాదా, బద్రీనాథ్, ఫాహిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవాలి - ఎస్పీ వకుల్ జిందల్






**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు సమాజ సేవా కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు. గుంటూరు నగర పోలీస్ కళ్యాణమండపంలో ఓపెన్ హౌస్ (పోలీస్ వారు వినియోగించే ఆయుధాల ప్రదర్శన) కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ హాజరై శాంతి భద్రతల పరిరక్షణ కొరకు తమ దైనందిన విధి నిర్వహణలో పోలీస్ వారు ఉపయోగించే వివిధ ఆయుధాలు మరియు పరికరాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. పోలీస్ శాఖ కార్యకలాపాలు, విధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులకు ఎస్పీ ఆయుధాల వివరాలను, వాటి వినియోగ విధానాలు ఎలాంటి సందర్భంలో ఎలాంటి ఆయుధం వాడవలసి ఉంటుంది ? ఆ ఆయుధం ఎలా పనిచేస్తుందో తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ కల్యాణ మండపంలో ఈరోజు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజారక్షణ మరియు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వారు ఉపయోగిస్తున్న ఆయుధాలు మరియు పరికరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, సమాజానికి పోలీసు వారు చేస్తున్న సేవలు గురించి తెలియజెప్పడం ఓపెన్ హౌస్ ముఖ్య ఉద్దేశం. ఇటువంటి కార్యక్రమాల వలన పోలీసులు తమ నిత్యజీవితంలో ఎదుర్కొనే సవాళ్లను మరియు వారు ఉపయోగించి ఆయుధాలను విద్యార్థులు నేరుగా చూడగలిగే అవకాశం ఉంటుంది. ప్రజలకు రక్షణ కల్పించే విషయంలో పోలీసులు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారని పోలీసుల సేవలను భావితరాలు స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో భాగస్వాములు అయ్యే విధంగా చైతన్య పరచటానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగ పడతాయని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఏదైనా ఊరికి వెళ్ళినప్పుడు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వారి గృహాన్ని రక్షించే విధంగా పోలీస్ శాఖ తరపున ఉచితంగా అందించే **"లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్"** అనే వ్యవస్థ పనితీరు గురించి వివరించడం. కార్యక్రమంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ(ఏఆర్) ఎ.హనుమంత, ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్, ఏఆర్ డిఎస్పీ ఏడు కొండల రెడ్డి, ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్, కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి, లాలాపేట సీఐ వెంకట ప్రసాద్, అర్ఐలు శివరామకృష్ణ, సురేష్, శ్రీహరి రెడ్డి, శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొనారు.



## అన్నా క్యాంటీన్లో కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** నగరంలోని అన్న క్యాంటీన్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ గురువారం పల్నాడు బస్టాండ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, భోజనం చేసి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. మాట్లాడుతూ, అన్న క్యాంటీన్ల పరిసరాల్లో ఆహారం తీసుకునే వారికి ఇబ్బంది లేకుండా పరిశుభ్రత పాటించాలన్నారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా, మౌలిక వసతులు కల్పించేలా పర్యవేక్షణ కోసం వార్డ్ సచివాలయ కార్యదర్శులను కేటాయించామని, వారు నిర్దేశిత సమయంలో క్యాంటీన్లో ఉండాలన్నారు. క్యాంటీన్ పరిసరాల పరిశుభ్రంకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రధానంగా త్రాగునీరు, పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# కుమ్మరి శాలివాహన కార్తీక వన సమారాధన

**గుంటూరు మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యం లో నవంబరు 2 ఆదివారం కార్తీక వన సమారాధన మహోత్సవం జరుగుతుందని గుంటూరు జిల్లా కార్యవర్గం తెలిపారు.వారు మాట్లాడుతూ మనం ప్రతి సంవత్సరం వనభోజనాలు ఏర్పాటు చేసుకునే తోట, ఈ సంవత్సరం తుఫాను వలన వర్షపు నీరు వచ్చి చేరింది.కావున అందుకు అనుగుణంగా గుప్తా గారి తోట నుండి గుంటూరు వచ్చే వైపు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ మెయిన్ రోడ్ పక్కన గ్రౌండ్ నందు కార్తీక వాన సమారాధన మహోత్సవం జరపబడుచున్నది.
కావున ఉమ్మడి గుంటూరు జిల్లా కుమ్మర శాలివాహనులు కుటుంబ సమేతం గా విచ్చేసి జయప్రదం చేయవలసింది గా వారు కోరారు.

వివరాలకు 9248541872, 9885929379, 9912817837, 8187848589, 7396796298, 7416252939, 8008861459, 7702204842, 9441631798, 9391497524, 7842121976 సంప్రదించాల్సిందిగా కోరుకోరారు.

# తుఫాను కల్లోలం - నిలకడగా ఉన్నాం అంటే కారణం వారే!

**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** ఎటువంటి విపత్కర పరిస్థితుల్లోనైనా, ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమించే అంకితభావం గల యోధులకు అభినందనలు. ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న ఈ భారీ తుఫాను (మొంథా తుఫాన్) ఉధృతిలో కూడా, మనం చాలావరకు ప్రశాంతంగా, సురక్షితంగా ఉండగలుగుతున్నామంటే, దాని వెనుక ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగుల నిస్వార్థ సేవ దాగి ఉంది. బయట వాతావరణం భయంకరంగా ఉన్నప్పటికీ, మన దైనందిన జీవితం సజావుగా సాగేలా చేస్తున్న ఆ మహనీయులకు మనమంతా హాట్సాఫ్ చెప్పాల్సిందే. ఈ క్లిష్ట సమయంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తున్న ముఖ్యమైన సంఘటన వివరించవచ్చు. **పాలకులు :** సీఎం చంద్రబాబు నాయుడు మొదలుకొని ఎమ్మెల్యేలు వరకు ఆయా నియోజకవర్గాల్లో కట్టెదెబ్బ ఏర్పాటు చేయడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా బయట పడగలిగాము. ఆస్తి నష్టం అంటే రోడ్లు ఆయా ప్రాంతాలలో సంబంధిత నివాస గృహాలు ఏదో కొద్దిపాటి దెబ్బతిన్నవే తప్ప మిగిలిన ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ముందస్తు హెచ్చరికలు జారీ చేయడం సంబంధిత అధికారులను అప్రమత్తం చేయడంతో పాటు స్థానిక ఎమ్మెల్యేలు ఆయనే నియోజక వర్గాల్లో అధికారులను సమన్వయం చేస్తూ కష్టపడిన తీరు అభినందనీయం. తుఫాను తీరం దాటే ప్రాంతాలను బీభత్సవ సృష్టించినప్పటికీ ఎటువంటి సంఘటనలు జరగకుండా బయట పడగలిగామంటే దానికి పాలకొల పాత్ర కీలకమని. **పోలీసు శాఖ :** శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ, నిరంతరం పర్యవేక్షిస్తూ, రాత్రనకా పగలనకా పనిచేస్తున్నారు. రహదారులు మూసుకుపోకుండా, చెట్లు పడినా తొలగిస్తూ, వీరు చేస్తున్న కృషి అమూల్యం. **రెవెన్యూ శాఖ :** తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, సహాయక శిబిరాలను ఏర్పాటు చేస్తూ, బాధితులకు తక్షణ సాయం అందిస్తూ, ఈ విపత్తు నిర్వహణలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. **జర్నలిస్టులు :** ఎండొచ్చినా, వాన వచ్చినా... విపత్తు సమయంలో వాస్తవ సమాచారాన్ని, అధికారిక హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ, వారిని అప్రమత్తం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరు సమాజానికి కళ్ళు. **ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు :** (విద్యుత్తు, వైద్య, పంచాయతీ, పారిశుద్ధ్య తదితర) విభాగానికి చెందిన ఉద్యోగులు కూడా తమ కుటుంబాలను వదిలి, కరెంటు అంతరాయాలు తొలగిస్తూ, వైద్య సేవలు అందిస్తూ, రోడ్లు శుభ్రం చేస్తూ విరామం లేకుండా పనిచేస్తున్నారు. నిజంగా, ఎటువంటి విపత్తునైనా సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రజల భద్రతకు భరోసా ఇస్తున్న ఈ అంకితభావం గల ఉద్యోగులందరికీ మన హృదయపూర్వక ధన్యవాదాలు. వారి నిరంతర శ్రమ వల్లే ఈ తుఫానులో కూడా మనం నిశ్చింతగా ఉండగలుగుతున్నాం!. అటువంటివారిని అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే తుపాను కారణంగా ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలో జరగకుండా ఉండేందుకు సమన్వయతం చేసిన కృషిని పలువురు ప్రశంసిస్తున్నారు.

# బాధితులకు బాసటగా నిలుస్తాం శాశ్వత గృహాల నిర్మాణానికి కృషి



**వరద బాధితులకు నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే కన్నా**

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను వరద బాధితులకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని, శాశ్వత గృహాలు నిర్మిస్తామని మాజీమంత్రి, శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారుల. గురువారం ముప్పాళ్ళ మండల పరిధిలోని గోళ్ళపాడు ఎస్టి కాలనీలో ని పునరావాస కేంద్రంలో వరద బాధితులకు ఆయన నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ నగేష్ అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ నిత్యావసర సరుకులతోపాటు బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున బాధ్యతగా ఆర్థిక సాయం కూడా అందిస్తున్నామన్నారు. సాధారణ జీవనానికి వచ్చేవరకు ప్రభుత్వం, పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, లీటరు నూనె, కేజీ పంచదార, కిలో ఉల్లిగడ్డలు దుంపలు అందించారు. తహసిల్దార్ నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి వ్యక్తికి వెయ్యి రూపాయలు చొప్పున, ప్రతి కుటుంబంలో సభ్యులకు మూడు వేల వరకు ఆర్థిక అందిస్తుందన్నారు. 25 కుటుంబాలకు 68 మంది సభ్యులకు ఈ సాయం చెక్కుల రూపంలో కన్నా చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, నాయకులు దరువూరి నాగేశ్వరరావు, కళ్ళం వీర భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

# రచ్చబండ కార్యక్రమం మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకముగా కోటి సంతకాల సేకరణ



**వినుకొండ మేజర్ న్యూస్ :** "పల్నాడు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ PAC మెంబర్ వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు గారి పిలుపు మేరకు రచ్చబండ" కార్యక్రమం మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటిసంతకాల సేకరణ తేది : 30-10-2025 కార్యక్రమంలో వై.యస్.ఆర్ మండల కన్వీనర్, జడ్పీటీసీ, సర్పంచ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ అధ్యక్షులు మండల అనుబంధ అధ్యక్షులు, ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైయస్ఆర్ సీపీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ బాధితులకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ చేయూత



**వినుకొండ మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ కారణంగా సంభవించిన వరదల్లో తీవ్రంగా నష్టపోయిన వినుకొండ మండలం నాగిరెడ్డిపల్లి పంచాయతీలోని అరుంధతీ కాలనీ మరియు రజక కాలనీలలోని 200కు పైగా కుటుంబాలకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అండగా నిలిచారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాల్లో ఉన్న వరద బాధితులకు వంట సామాగ్రిని పంపిణీ చేశారు. ప్రతి కుటుంబానికి రెండు దుప్పట్లు,రెండు చీరలు అందజేశారు. వరద బాధితులకు ప్రభుత్వ తక్షణ ద్వారా అందించిన బియ్యం బస్తా, నిత్యావసర సరుకులు, రూ.1000 ఆర్థిక సహాయాన్ని అందించారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ చేసిన సహాయం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరిశీలకులు మానుకొండ శివప్రసాద్ గారు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి (40) మృతి చెందిన సంఘటన పై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 29 తేదీ బుధవారం రాత్రి ఏటుకూరు సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద ఇతన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొంది. సంఘటనలో తీవ్ర గాయాలు కావడంతో 108 సిబ్బంది ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం చికిత్స పొందుతూ మృతి చెంది నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. మృతుడు జీన్స్ ప్యాంట్, ఎరుపు గీర్ల చొక్కా ధరించి ఉన్నాడని చెప్పారు. మృతుని వివరాలు తెలిసినవారు 8688831376, 8688831606 అనే నంబర్లకు సంప్రదించాలని ఎస్సై కోరారు.

# మాచవరంలో 8 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్ - ఎస్సై తిరుపతిరావు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండల కేంద్రమైన మాచవరం సినిమా హాల్ సెంటర్ అవుట్ కట్స్ లో నిబంధనలకు విరుద్ధంగా పేకాడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామ ని ఎస్సై తిరుపతిరావు గురువారం తెలిపారు. వీరి వద్ద నుంచి 4,570 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్న అన్నారు. వీరిపై కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరుస్తామన్నారు. గ్రామాల్లో పేకాటలాడిన, గంజాయి అమ్మిన, మాదకద్ర వ్యాలు వాడిన, కఠిన అక్రమ మద్యం అమ్మకాలు జరిపిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తిరుపతిరావు హెచ్చరించారు. ఎస్సై తిరుపతి రావు తో పాటు ట్రైనింగ్ ఎస్సై జి.అబ్రహం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లాలుపురం స్మశానం రహదారికి మోక్షం...

- కూటమి నాయకుల చొరవ
- స్పందించిన అధికారులు





**లాలుపురం (గుంటూరు) మేజర్ న్యూస్ :** మోకాళ్ల లోతు బురదలో శవాన్ని స్మశానం లోకి మోసుకొని వెళ్లాలంటే నరకాన్ని చూడాల్సి వచ్చేది. స్మశాన వాటిక రోడ్డుతో పాటు... లోపల కూడా బురదతో నిండి ఉంది. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతం కాదు. గుంటూరు శివారు లాలుపురం స్మశాన వాటిక దుస్థితి. విషయాన్ని గుర్తించిన పంచాయితీ అధికారులు, కూటమి నాయకులు చొరవతో ఏట్టికే లకు ఆ స్మశాన వాటిక రహదారికి మోక్షం లభించింది. అధికారులు నేతలు వెంటనే జాతీయ రహదారి నుంచి స్మశానంలోకి వెళ్లే మార్గాన్ని ఫ్లై యాష్ తో సరి చేశారు. అలాగే స్మశాన వాటికలో కూడా బురద ఆనవాళ్లు లేకుండా ఫ్లై యాష్ ను రోడ్డుగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం స్మశాన వాటిక లోకి వెళ్లే మార్గం సమస్య తీరినట్లు అయింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు, పంచాయితీ అధికారులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర సమస్యగా గుర్తించి... ఆ సమస్యను పరిష్కారం చేయటం వారి ఉన్నత మైన పనితీరు కు, సేవా భావానికి అద్దం పడుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మొంథా తుఫాను ప్రభావం వల్ల అవస్థలు పడుతున్న ఉదయ్ నగర్ కాలనీ వాసులు



**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు మండలంలో నకరికల్లు శివారు ఉదయ్ నగర్ కాలనీ లో వర్షాలు ప్రభావం వలన మూడు గుడిసెలు పడిపోయాయి గ్రామంలో కరెంటు లేక మంచినీరు కూడా లేక అవస్థలు పడుతున్న గ్రామస్తులు 200 ఓటింగ్ మా పరిస్థితి ఏమిటో మీరే చూడండి అంటూ అవస్థలు పడుతున్నారు సంబంధిత అధికారులు మా గ్రామానికి సందర్శించి మాకు అవసరమైన మంచినీరు కరెంటు కూలిపోయిన కొన్ని గృహాలు కు నష్టపరిహారం అందజేయాలని వారు తెలిపారు.

# మండలంలో తుఫాన్ వలన నష్టపోయిన పొలాలను పరిశీలిస్తున్న అధికారులు



**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు మరియు నరసింగపాడు గ్రామాల నందు మొంథా తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన వరి పొలాలను మండల వ్యవసాయం అధికారి ఇంచార్జి శ్రీ పోట్ల నరసింహారావు మరియు నకరికల్లు తహశీల్దార్ కె పుల్లారావు పరిశీలించారు. వరి పొలం గింజ గట్టి పడే దశలో ఉన్నందున పొలంలో నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలని మరియు పంటలో నీరు నిలిచిన లేదా పడిపోయిన పంట నందు కంకిలో మొలకలు కనబడితే 50 గ్రాముల ఉప్పును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని దీనివల్ల కంకులు రంగు మార్పును తగ్గిస్తుందని తెలిపారు. నీరు తగ్గిన తర్వాత ఎకరానికి హెక్సాకోనజోల్ 400 ఎంఎల్ / ప్రొపికోనజోల్ 200ఎంఎల్ పైరు పై పిచికారి చెయ్యాలని రైతులకు తగు సూచనలు ఇచ్చారు వాలిన దుబ్బులను తాడులతో కలిపి కట్టుకోమని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ముస్తాక్ ప్రభాకర్ మరియు గ్రామ నాయకులు రైతు సోదరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సాయం చేయాలి : సీపీఐ



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఈనెల 28,29 తారీకుల్లో కురిసినటువంటి మొంథా తుఫాన్ వల్ల పూర్తిగా ఇల్లు మునిగిపోయి ఆర్థికంగా నష్టపోయి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న వినుకొండ మండలం విఠం రాజు పల్లి పంచాయతీ వయ్యకంటి శివప్రసాద్ ఎస్టి కాలనీవాసులను ప్రభుత్వం ఆదుకొని, ఆర్థిక సహాయం చేయాలి అని ఈరోజు సిపిఐ పార్టీ వినుకొండ నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో వినుకొండ మండల తాసిల్దార్ గారికి కాలనీవాసులతో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, వినుకొండ మండల పార్టీ కార్యదర్శి కొప్పురప్ప మల్లికార్జున, వయ్యకంటి శివప్రసాద్ కాలనీ వాసులు సిహెచ్ నాగరాజు, అంకమ్మరావు, చిన్నారి, మార్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ శానిటేషన్, సూపర్ క్లోరినేషన్ కార్యక్రమం



**నకరికల్లు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన నకరికల్లులో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మరియు పల్నాడు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వారి సూచనలను మేరకు నకరికల్లు మండలంలో శానిటేషన్ డ్రైవ్ ను చేపట్టిన డిప్యూటీ ఎంపీడీవో కే వి శివ ప్రసాద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో మంచినీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేయాలన్నారు. గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి ఆ నీటిని వెలుపలికి తరలించాలన్నారు పాఠశాలల వద్ద మరియు అంగన్వాడీ సెంటర్ల వద్ద శానిటేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు వైద్య ఆరోగ్య సిబ్బందితో హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చేయాలని డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్ సూచించారు.

## తహసీల్దార్ లేక కార్యాలయం వెలవెల




**వినుకొండ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఈపూరు మండల తహసీల్దార్ లేక పోవడం తో కార్యాలయం వెలవెలబోతుంది. 10 రోజులు పైగా సెలవు పై వెళ్ళడం తో మండలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇన్చార్జి గా వినుకొండ తహసిల్దార్ నూ నియమించినప్పటికీ డిజిటల్ సిగ్నేచర్ ఇవ్వలేదని, రెవెన్యూ అధికారి రామారావు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఈపూరు తాహసీల్దార్ ను నియమించవలసిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

## పత్తి, వరి, మిర్చి, పంటలు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన పుల్లారెడ్డి



**గురజాల జిల్లా మేజర్ న్యూస్ :** గత నాలుగు రోజుల నుంచి కురిసిన వర్షాలకి పంటలు దెబ్బతిన్నాయని ఎం.ఏ.ఓ.వై.పుల్లారెడ్డి గురువారం తెలిపారు. మండలం మొత్తం మాడుగుల, గురజాల, చర్లగుడిపాడు, గ్రామాలకు వెళ్లామని తెలియజేశారు ముఖ్యంగా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు ఎం.ఏ.ఓ.వై.పుల్లారెడ్డి తెలియజేశారు. ముందుగా రైతులు పొలములో మురుగునీటిని త్వరగా పోయే మార్గం ఏర్పరుచుకోవాలని ఆయన అన్నారు. పత్తి పొలాలు మురుగునీటిని వెళ్ళగొట్టిన తర్వాత ఒక లీటర్ నీటికి 10 గ్రాములు యూరియా ఐదు గ్రాములు జింక్ సల్ఫేట్ పిచ్చి కారు చేయాలని అన్నారు. కాయ కుళ్ళి నివారణకు మూడు గ్రాముల కాపర్ ఆక్సైడ్ క్లోరైడ్ మరియు 0.1 స్టెప్లిన్ కలిపి మొక్కల కింది భాగాన కాయలు తడిచేలాగా పిచికారి చేయాలని గూడ కాయలు తడిచేలాగా పిచికారు చేయాలి. కాయలు ఎక్కువగా రాలటం ఉంటే ఫోనో ఫిక్స్ జీరో పాయింట్ 25 ఎంఎల్ నీటికి కలిపి చేయాలి వరి పంటలో నిలబెట్టి కట్టలు కట్టాలి 50 గ్రాములు కళ్ళు ఉప్పు లీటర్ నీటికి కలిపి కొనాలపై పిచికారి చేయాలి. గింజ రంగు మారకుండా మానిపండు తెగులు రాకుండా ఎకరానికి 25 ఎం ఎల్ పిచికారి చేయాలని గురజాల మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.

## రోటరీక్లబ్ ఆఫ్ గ్రేటర్ సహాయ కార్యక్రమాలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** పాఠశాలల్లో తక్షణం కావలసినవి, చిన్నవి అయిన కొన్ని అవసరాల విషయంలో ప్రభుత్వం వరకు పోకుండా స్వచ్ఛంద సంస్థలు కొన్ని దించిసమకూర్చుతాయని రోటరీక్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ కూడా ఆ సంప్రదాయం కొనసాగిస్తూ అవసరాల ప్రాతిపదికన సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని క్లబ్ అధ్యక్షులు ఏరువ వెంకట నారాయణ అన్నారు. స్థానిక %చీరాా% కాలనీ %గ్లా% హైస్కూల్ నందు క్లబ్ సభ్యుల సౌజన్యం తో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ వారు ఇటీవల కాలంలో జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలలో రాణించి మెడల్స్ సాధించిన శావల్యాపురం మండలానికి చెందిన 5 గురు క్రీడాకారిణులకు ఒక్కొక్కటి 5000 రూపాయల విలువ కలిగిన బాల్ బాడ్మింటన్ కిట్లను బహుకరించారు. కార్యక్రమ 0లో క్లబ్ కార్యదర్శి షేక్ బాజీ, కోశాధికారి పొత్తూరి నవీన్, క్లబ్ జిల్లా ముఖ్యులు ఆలా శ్రీనివాసరావు, చిరుమామిల్ల కోటేశ్వరరావు, క్లబ్ డైరెక్టర్ లు గుమ్మా శ్రీకాంత్ రెడ్డి, షేక్ మస్తాన్, గుత్తా గురునాథం, కూచి రామాంజనేయులు, క్లబ్ సభ్యులు నాగేంద్రుడు మాష్టారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వీరప్పయ గారు, పద్మజ మేడం, క్రీడా శిక్షణను ఇస్తున్న రాధాకృష్ణమూర్తి ఉపాధ్యాయులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాచవరం లో సూపర్ శానిటేషన్, సూపర్ క్లోరినేషన్



**మాచవరం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మాచవరం లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి సూచనలను మేరకు మాచవరం మండలంలోనీ మాచవరం లో శానిటేషన్ డ్రైవ్ ను చేపట్టిన మాచవరం మేజర్ పంచాయితీ కార్యదర్శి కె.కోటేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మాచవరం గ్రా మం లో మంచినీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేయించారు. గ్రామం లో అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఎం పి.డి.ఓ విష్ణు చిరంజీవి సూచించారు ఆయన అన్నారు. ఆయనతోపాటు సచివాలయ సెక్రెటరీ టి. వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "మాదిగ సంక్షేమ పరిషత్" జాతీయ మహిళ విభాగం అధ్యక్షురాలిగా నూతక్కి కృష్ణ రేఖ



**వినుకొండ మేజర్ న్యూస్ :** మాదిగ సంక్షేమ పరిషత్–ఆంధ్రప్రదేశ్ (MSP) (RGD NO: 273/2024) జాతీయ మరియు రాష్ట్ర స్థాయి నూతన కమిటీల నియామకంలో భాగంగా బాపట్ల జిల్లా, నర్సాయపాలెంకు చెందిన నూతక్కి కృష్ణ మాదిగ జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియామకం. ఈ సందర్భంగా నూతక్కి కృష్ణ రేఖ మాదిగ మాట్లాడుతూ **"మాదిగ సంక్షేమ పరిషత్"** జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు తెన్నేటి సురేష్ మాదిగ నాయకత్వంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలకు, సంఘ విధి విధానాలకు అనుగుణంగా మాదిగల సమగ్ర అభివృద్ధి కోసం, మాదిగ గ్రామాలలోని సమస్యల కోసం మరియు అణగారిన బడుగు బలహీన వర్గాల (ఎస్టీ, ఎస్సీ, క్రిస్టియన్ మైనారిటీస్) లను కలుపుకుని వారి సమస్యలపైనా, వారిపై జరుగుతున్న దాడులపైన నా వంతుగా కష్టపడి పని చేస్తానని తెలియజేస్తూ, నన్ను ఎన్నిక చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు దరూరు నరేష్ మాదిగ కృతజ్ఞతలు.

## శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానం పునరుద్ధరణ



**వినుకొండ మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామమునకు చెందిన శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానం పునరుద్ధరణలో భాగంగా ఈరోజు గ్రామానికి చెందిన పెద్ది శెట్టి వంశ పరంపర ధర్మకర్త అయినటువంటి గజవల్లి వెంకట సుబ్బారావు ధర్మపత్ని వెంకట సత్యవతి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి కుమారులు గజవల్లి వెంకట రామయోగి నాగ ప్రసాద్ నాగ మునీశ్వరరావు నాగ పవన్ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో ఈరోజు స్వామివారికి భారీ విరాళం ఆరు లక్షల 6 వేల, 69 రూపాయలు దేవస్థాన జూనియర్ అసిస్టెంట్ దద్దాల కోటేశ్వరరావు అందజేశారు ఈ సందర్భంగా విరాళం అందజేసిన దంపతులను దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమానికి ఆలయఅభివృద్ధి కమిటీ సభ్యులు బేతపూడి వెంకటేశ్వర్లు అడక లింగరాజు గంజి వేడుకొండలు కజ్జాయం లక్ష్మీనారాయణ పరిటాల వెంకటేశ్వర్లు రంగనాయకులు పొట్టి రాజేష్ కుమార్ మరియు దేవాదాయ శాఖ ఈవో శివనాగిరెడ్డి తెలిపారు.

## కాపు, కమ్మల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న జగన్

### ఇప్పుడు 11 ...భవిష్యత్తులో జగన్ కూడా గెలిచే పరిస్థితి లేదు



**పాత్రికేయుల సమావేశంలో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ**

**సత్తెనపల్లి , మేజర్ న్యూస్ :** కాపు, కమ్మ సామాజిక వర్గాల మధ్య జగన్ చిచ్చు పెట్టాలని చూస్తున్నారని, ప్రజలు గత రాక్షస పాలన పై బుద్ధి చెప్పి 11 సీట్లు ఇచ్చారని, పద్ధతి మార్చుకోకపోతే భవిష్యత్తులో జగన్ కూడా గెలిచే పరిస్థితి లేదని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. గురువారం పట్టణం లోనీ రఘురామ్ నగర్ కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..కులాలు, మతాల మధ్య చిచ్చు రేపి వైసీపీ ముఠా పబ్బం గడుపుకుంటుందన్నారు. జగన్ హయాంలో రాక్షస, అరాచక పాలన సాగిందన్నారు.శవాలతో రాజకీయం చేస్తున్న జగన్ .. ఇకనైనా పద్ధతి మార్చుకోవాలన్నారు. ప్రత్తిపాడు లో మహిళా ఆత్మహత్య చేసుకుంటే వైసీపీ నాయకులు శవ రాజకీయం చేశారని మండిపడ్డారు.మాజీ ఎంఎల్ఏ లు, ఎంపి ల కు బూతులు తిట్టే స్క్రిప్ట్ జగన్ దగ్గరినుంచే వస్తుందన్నారు. వైయస్సార్సీపి వారికి విమర్శకు ప్రతి విమర్శ చేసే సంస్కృతి లేదన్నారు. రాష్ట్రం ప్రగతి పథంలో పయనించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.కూటమి ప్రభుత్వం శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారనైనా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదనీ హెచ్చరించారు. రాష్ట్రంలో తుఫాను సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక జాగ్రత్తలు తీసుకున్నారన్నారు.తుఫాను కు సత్తెనపల్లి లో ఎటువంటి ప్రాణ నష్టం, ప్రమాదకర సంఘటనలు జరగలేదన్నారు. ఈ కార్యక్రమం లో ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, దరువూరి నాగేశ్వరరావు, ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.